మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
సోమవారం 15 జనవరి 2024 పేజీలు 8

## రైతుల కష్టాలు తీర్చేందుకు

# కదిలిన మంత్రి జూపల్లి

- ఉమ్మడి పాలమూరు జిల్లాలో రామన్ పాడ్ ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయండి
- సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు మంత్రి ఆదేశాల
- రామన్ పాడ్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన మంత్రి జూపల్లి





**చిన్నంబావి మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగానికి ఖరీఫ్ పంట చివరి తడికి నీళుఅందించాలని, అందుకు అవసరమైన నీటిని రామన్ పాడ్ జలాశయం నుంచి విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంటకు సరిపడా నీరులేక పంటలు ఎండిపోతున్నాయని, కనీసం చివరి తడికైనా నీటిని విడుదల చేయాలని పలువురు రైతులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు. రామన్ పాడ్ ప్రాజెక్ట్ ను సందర్శించి, జలాశయంలో నీటి లభ్యతపై నీటిపారుద శాఖ అధికారులను ఆరా తీశారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, పంట చివరి తడికి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా జూరాల నుంచి రామన్ పాడ్ - గోపాల్ దిన్నె వరకు అమరచింత, ఆత్మకూర్, మదనాపురం కొత్తకోట, పెబ్బేరు, శ్రీరంగపురం, వీపనగండ్ల,

మిగతా 2లో

# ఏర్పాట్లు పూర్తి..

- చెంచులతో వర్చువల్‌గా సమావేశం కానున్న ప్రధాని నరేంద్రమోడి
- ప్రధాన మంత్రి పాల్గొనే వర్చువల్ కార్యక్రమానికి గిరిజన ప్రాంత చెంచులు హాజరు కావాలి
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్(పీఎం జన్‌మన్ యోజన) పథకంలో భాగంగానే ఈనెల 15 వ తేదీన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గిరిజన ప్రాంత చెంచులతో వర్చువల్ గా నిర్వహించే సమావేశానికి జిల్లా యందలి 88 ఆవాస గ్రామాల చెంచు ప్రజలందరూ ఆహ్వానితులేనని, చెంచులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రధాని నిర్వహించే ఈ సమావేశం సోమవారం ఉదయం పన్నెండు గంటలకు ప్రారంభం అవుతుందని 88 చెంచు గ్రామాల చెంచు లబ్ధిదారులందరూ ఉదయం పదీ గంటలకే మన్ననూరు వేదిక వద్దకు హాజరు కావాలని తెలిపారు.ప్రధాని వర్చువల్ సమావేశానికి కావలసిన అన్ని ఏర్పాట్లను మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లను అధికారులు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు



## కదిలిన మంత్రి జూపల్లి

(మొదటిపేజీ తరువాయి)

చిన్నంబావి మండలాలకు లెఫ్ట్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకురుతుందని బీమా ఎత్తిపోతల పథకం ద్వారా కొత్తకోట, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుంది. అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్ట్ లో నీటి లభ్యత తక్కువగా ఉందని దీంతో కనీసం చివరి తడికి నీరందంచాలని రైతులు కోరుతున్నారు. ఖరీఫ్ పంట చివరి తడికి నీటిని విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యశీల రెడ్డి, చిన్నంబావి మండల ప్రజాప్రతినిధులు పెబ్బేటి రామచాంద్రారెడ్డి, ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్, జంగబిచుపల్లి యాదవ్, కొత్త కళ్యాణ్ కుమార్, మందడి చిదంబర్ రెడ్డి ,చంద్రశేఖర్ యాదవ్, ఈదన్న యాదవ్ ,వడ్డెమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## తలపెట్టారు మొండెం మరిచారు!?




**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ న్యూటౌన్ నందు జూనియర్ కళాశాల చౌరస్తాను. నగర కూడలిలా సుందరీ కరణలో భాగంగా సుభాష్ చంద్ర బోస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను తొలగించి వాటికి బదులుగా కొన్ని అలంకరణ ప్రజాకర్షణ విధమైన కప్పు, ఆల్ఫాబెట్స్ మ్యాన్ లాంటి విగ్రహాలు పెట్టి సుందరీకరించారు చాలా సంతోషం, అలాగే పక్కల ఒక చిన్న సుందర పార్కు కట్టి అక్కడ సుభాష్ చంద్రబోస్, భగవాన్ గౌతమ బుద్ధ విగ్రహాలను పెట్టారు వాటిపై భాగంలో దేశ చిహ్నమైన సామ్రాట్ అశోక విజయ్ స్తూపంలోను నాలుగు సింహాల చిహ్నమైన భారత రాజముద్రను ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు వాటి నిర్మాణ భాగంలో సింహాల యొక్క తలలను పెట్టి మిగతా మొండెంభాగం వదిలేసినారు. మన భారత రాజముద్రను మధ్యంత రంగా వదిలేయడం దేశ గౌరవానికి భంగం కలిగించి అవమానించి నట్లుగా మేము భావిస్తున్నాం కనుక కాంట్రాక్టర్ పై చట్టరీత్య చర్య తీసుకుని సంబంధిత అధికారులు మరియు స్థానిక గౌరవ ఎమ్మెల్యే చొరవ తీసుకొని నిలిచిపోయిన చిహ్నాన్ని పూర్తిచేసి దేశ రాజముద్రకు గౌరవం కల్పించాలని . తెలంగాణ దళిత పాంథర్స్ సొసైటి రాష్ట్ర అధ్యక్షులు పట్నం చెన్నయ్య కోరారు.

## పేదింటి కుటుంబానికి ఏడు లక్షల ఎల్ఓసి



**నవాబ్ పేట మేజర్ న్యూస్:** నవాబుపేట మండలంలోని ఇప్పటూర్ గ్రామం చౌటపల్లి కి చెందిన దుబ్బ చెంద్రయ్య కుమారుడు అయిన దుబ్బ వంశి ఆపరేషన్ కొరకు అవసరమైన డబ్బుల కోసం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఆ గ్రామ నాయకులు వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి రూ.7 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన %ూాజ% కాఫీని దుబ్బ చెంద్రయ్యకు కాంగ్రెస్ నాయకుల అందజేశారు. ఇందుకు గాను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్ రవి కిరణ్ తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ పట్టణంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తుంగభద్ర పుష్కర ఘాట్ లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి సుభాషిని, రెండో బహుమతి మీనా, మూడో బహుమతి భారతి, నాలుగో బహుమతి పూజ గెలుపొందారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించామని యూత్ అధ్యక్షులు రజిని బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, దేవాలయం మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, జితేందర్ గౌడ్, ఆంజనేయులు, జయ రాములు, ఆకుమళ్ళ కృష్ణమూర్తి, వెంకటరామయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల నాథుని ఉత్సవాల్లో భాగం కావడం ఆనందంగా ఉంది

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** తిరుమల నాథుని ఉత్సవాల్లో భాగం కావడం ఆనందంగా ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు హన్వాడ మండలం గొండ్యాల గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన రథోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ తిరుమలనాథుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అర్చకులు ఎమ్మెల్యే తిరుమలనాథుని శేషవస్త్రంతో సత్కరించింది, తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వాదం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయంగా వెలిసిన శ్రీ తిరుమలనాథుని సేవలో ఈ నూతన సంవత్సరం ప్రారంభం లో గడపడం నాకు చాలా సంతోషంగా ఉంది అని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సుఖ సంతోషాలతో వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రాంగణంలో ఎంతో ప్రశాంతత లభించింది అని ఆయన తెలిపారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొండ్యాల సర్పంచ్ రాంపూర్ వెంకటయ్య, మండల అధ్యక్షుడు టంకర కృష్ణయ్య యాదవ్, నంబి వెంకటాద్రి, రమేష్, నాయకులు ఎన్ పి వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రంగనాయక స్వామివారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి, మేఘారెడ్డి




**శ్రీరంగపుర్ మేజర్‌న్యూస్ :** శ్రీరంగపుర్ జెడ్పీటీసీ మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ఆహ్వానం మేరకు శ్రీ రాంగపుర్ మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవాలయానీ సందర్శించడం జరిగింది. విచ్చేసిన మంత్రిని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న అనంతరం శ్రీ రంగాపుర్ మండల కేంద్రంలో ఉన్న మా దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న టూరిజం గెస్ట్ నీ వాడకంలోకి తీసుకొని రావాలని గత ప్రభుత్వాలకు ఎంత విన్నవించినా పటించుకోలేదు కానీ మీరు ప్రత్యేక చోరువ చూపి అభివృధి చేయాలని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మంత్రి కి తెలియచేయడం జరిగింది. మంత్రి మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ కచ్చితంగా మీరు అనుకునంట్లుగా పూర్తి బాధ్యత వహించి పర్యాటక కేంద్రంగా చేసి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అభివృధి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో సంస్కృతిని కాపాడుకొని ముందు తరాలకు అందిద్దాం

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకుడు కాయితీ ఆశాదిప్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సమాజంలో సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొని, ముందు తరాలకు అందించాలని తాంద్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. ఆదివారం సంక్రాంతి పండగ పురస్కరించుకొని కాయితి ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థంగా తాంద్ర గ్రామంలో మహిళలచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొనడం గ్రామంలో సందడి నెలకొంది, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతిగా 6వేలు, ద్వితీయ బహుమతిగా 3వేల రూపాయలను ఆశాదీప్ రెడ్డి దంపతులు అందజేశారు, ముగ్గుల పోటీలో పాల్గొన్న యువతులకు, మహిళలకు ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్స్ లను అందజేశారు, ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి ముందుగా గ్రామంలోని ఆలయాలను దర్శించుకుని, ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రత్యేకగా సంక్రాంతి పండగ జరుపుకుంటారన్నారు, మహిళలకు అత్యంత ప్రీతికరమైన పండగ సంక్రాంతి పండగని సంక్రాంతి పండగ రోజు ఇంటి ముందు గొబ్బెమ్మలు, ముగ్గులతో మహిళలు అలంకరిస్తారన్నారు, ప్రస్తుత హైటెక్ యుగంలో సాంస్కృతిక సాంప్రదాయాలు మర్చిపోకుండా ఉండేందుకే తాంద్ర గ్రామంలో తన తండ్రి కాయితీ ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఆశాదీప్ రెడ్డి తెలిపారు, మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో అశోక్, ఆశాదీప్ రెడ్డి యువజన నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తల్లి మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్




**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని దాసర్ పల్లి గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి. అనంతరం ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కావలి నాగన్న నీ పరామర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్.

## కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కౌకుంట్ల యువకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూ ర్ మండలం అన్నసాగర్ గ్రామంలో దశదిన కర్మ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు మర్యాద పూర్వకంగా కలిసిన కౌకుంట్ల యువకులు, గుముడాల చంటి గౌడ్, సయ్యద్ జక్కి పాల్గొన్నారు.

## వైభవంగాగోదా రంగనాథ స్వామి కళ్యాణం



**ఇటిక్యాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లి క్షేత్రంలోని కృష్ణానది సమీపాన శ్రీ కోదండరామ స్వామి దేవాలయం నందు ధనుర్మాస మహోత్సవాలలో భాగంగా కళ్యాణం నిర్వ హించారు. ఇట్టి కళ్యాణాని వల్లూరు నాగేశ్వర్ రెడ్డి జ్ఞాపకార్థము వారి మనవళ్లు మనవరాలు జరిపించడం జరిగినది అలాగే కల్యాణానికి వచ్చిన భక్తులకు మరియు దేవాలయమునకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం వల్లూరు నాగేశ్వర్ రెడ్డి మనవాళ్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ శ్రీ సురేందర్ రాజు తెలియజేశారు

## శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డెమాన్ సుధాకర్ రెడ్డి



**ఉండవెల్లి మేజర్‌న్యూస్:** భోగిపండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు అంబరానంటాయి. వేకువజామునే భోగి మంటలు వేసి కోలాహలంగా కుటుంబ సమేతంగా అందరూ పండుగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు, భోగి, శు భాకాంక్షలు తెలిపారు. సకల జనులకు సుఖసంతోషాలు కలిగించాలని అన్నారు. ప్రతిఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. అందిరి జీవితాలు ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆనందమయం కావాలన్నారు.

## పండగకి ఊర్లోకి వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త : ఎస్సై వెంకటేష్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** పండగ సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేవాళ్లు ఇండ్లలో ఎలాంటి విలువైన వస్తువులు అనగా బంగారము, వెండి, డబ్బులు మొదలగునవి పెట్టి వెళ్ళకండి. వీలైతే వెంబడి తీసుకెళ్లండి. అని దేవరకద్ర మండల్ .ఎస్సై వెంకటేష్. తెలిపారు అదేవిధంగా తాళాలు బయటికి కనపడని విధంగా అనగా డోర్లకు కర్టెన్స్ వేయడం, గేటు బయట నుండి కాకుండా లోపల నుండి గేటుకు తాళం వేసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోగలరు పండగల సమయంలో అందరూ ఊళ్లల్లోకి వెళ్తారనె ఉద్దేశంతో దొంగలు దొంగతనాలకు పాల్పడుతున్నారు. కావున తగు జాగ్రత్తలు తీసుకోగలరని దేవరకద్ర పోలీస్ స్టేషన్ పోలీసు వారి మనవి.

## ఎలిగండ్లలో ముగ్గుల పోటీలు



**మరికల్ మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఎలిగెండ్ల గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. పోటీల్లో చైత్ర గౌడ్ ప్రథమ, అక్షిత ద్వితీయ, పరిజాత తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి బహుమతులతో పాటు నగదును అందజేశారు. విజయ్ రెడ్డి,నరేష్ గౌడ్, వెంకటేష్, అజయ్, మోహన్ పాల్గొన్నారు.

# క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం : మంత్రి జూపల్లి





**పానగల్ (మేజర్ న్యూస్):** క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహద పడుతాయని, తద్వా రా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం పానగల్ మండలంలోని కేతేపల్లి గ్రామంలో జూపల్లి యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి మహిళ, పురుషుల నెట్ వాలీబాల్ చాంపియన్ షిప్ టోర్నీని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుణీలను పరిచయం చేసుకున్న అయన క్రీడాకారులతో వాలీబాల్ ఆడి ఉత్సహాన్ని నింపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మారిన సమాజంతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొనే వారి సంఖ్య తగ్గిపోయి, సెల్‌ఫోన్‌లకు అత్తుకుపోయి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఆహారపు అలవాట్లు మారిపోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యాలను కాపాడుకునేందుకు క్రీడలు, వాకింగ్, వ్యాయామం తదితరాలు అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీపడే అభ్యర్థులకు ఫిట్నెస్ ఉన్న వారికి టికెట్ కేటాయిస్తామని చెప్పడంతో సభలో నవ్వులు విరిసాయి. మరోవైపు యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడాకారులు ఆటల పోటీల్లో పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు, కార్యక్రమంలో నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కేతేలల్లి రవి, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి ముందు రంగు రంగుల రంగవల్లికలు





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** సంక్రాంతి అంటే రంగురంగుల రంగవల్లికలు ప్రతి ఇంటి నిండా మహిళలు రంగురంగుల వేస్తూ ముగ్గులు మధ్య గొబ్బెమ్మలు అంతా సంబరాలు చేసుకునే పండుగ వాతావరణం. సంక్రాంతి రోజు అనధికర ముగ్గులు పోటీలో జరుగుతాయి. ప్రతి మహిళ ఇంటి ముందు రంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుకునే దినమే సంక్రాంతి పండుగ. మహిళలు తెల్లవారుజామున చలిమంటలతో గొబ్బెమ్మలు వేస్తూ సంక్రాంతి పండుగ చలిమంటలకు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందశాలతో పండుగ వాతావరణం చేసుకుంటారు పిల్లాపాపలతో ప్రతి ఇంటింటా రంగుల ముగ్గల ను వేసి పండుగను జరుపుకోవడమే సంక్రాంతి పండగ.

## నడింపల్లి గ్రామంలో ముగిసిన క్రీడా పోటీలు

### - కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రదానం



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలంలోని నడింపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా క్రీడా పోటీలు నిర్వహించారు యువత క్రీడలపై మక్కువ చూపాలని పిలుపునిచ్చారు ఆదివారం ఉదయం నిర్వహించిన క్రీడలో చెన్నై సూపర్ కింగ్స్ టీం కైవసం చేసుకుంది రెండవ టీమ్ గా ముంబై ఇండియన్స్ గెలుపొందాయి మొదటి బహుమతి పది వేలు, రెండవ బహుమతి ఐదు వేల రూపాయలతో పాటు ట్రోఫీలను నిర్వాహకులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల యువతలో పోటీతత్వం, ఐక్యత భావం పెంపొందుతాయన్నారు, గ్రామీణ స్థాయిలో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వేశ్వర చారి. దేవేందర్ రెడ్డి. గణేష్. క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే జిఎంఆర్.ఆర్థిక సహాయం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రములో నిరుపేద కుటుంబానికి నికి చెందిన బందేల రాజు ఆదివారం గుండె పోటుతో మరణించడం జరిగింది ఈ విషయం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మదుసూదన్ రెడ్డి (%+వీ=%) దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం తో చిన్న చింతకుంట మండల కాంగ్రెస్ నాయకులు మృతిని కుటుంబమును దర్శించి అత్యక్రియల నిమిత్తం మృతుని భార్యకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మాజి కోఅప్షన్ జిజి. పౌలు.టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు రామలింగం ఖాజా ,మండల.యూత్ కాంగ్రెస్, నాయకులు యస్ ఆర్ శ్యామ్ సన్ తది తరులు పాల్గొన్నారు

## ఆలా శశివర్ధన్ రెడ్డికి నివాళులు అర్పించిన తెలంగాణ మాజి గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద రజిని సాయిచందు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరులు కీ"శే"ఆల శశివర్ధన్ రెడ్డి ఏకాదశ దినకర్మ కార్యక్రమము సందర్భంగా గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద రజిని సాయిచంద్ పాల్గొని వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు. వారి వెంట దేవరకద్ర మాజీ మార్కెట్ చైర్మన్ దోబ్బలి ఆంజనేయులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ ఆకట్టుకున్న ముగ్గులు



**దామరగిద్ద మేజర్‌న్యూస్ :** సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ ప్రతి ఇంటి వాకిళ్లలో రంగురంగుల రంగవల్లికలు కనిపిస్తాయి గోమయంతో వాకిళ్లను అలికి వాకిల్లో శ్రద్ధగా రకరకాల ముగ్గులు వేసి వాటిని పసుపు కుంకుమలతో అలంకరించి చక్కగా వాటి మధ్య గొబ్బెలు పేర్చి వాటిని పూలతో అభిషేకించి ఓ అద్భుతమైన వాతావరణాన్ని సృష్టిస్తారు సంక్రాంతి రోజు మహిళామణులు ఒక విధంగా చెప్పాలంటే సంక్రాంతి రోజు అనధికార ముగ్గుల పోటీలే జరుగుతాయి తన ఇంటి వాకిలి ముగ్గుని ప్రతి ఇల్లాలూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని మరీ వేస్తుంది. అది సంక్రాంతి అంటారు మండల కేంద్రంలో జిల్ల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు మాజీ జడ్పీటిసి వెంకటమ్మ భీమయ్య గౌడ్ స్వగృహంలో సంక్రాంతి ముగ్గులు చూపరులను ఆకటుకున్నయి ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటసి భానుప్రియ మాజీ జడ్పీటసి వెంకటమ్మ భీమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలంలో సూర్య దినపత్రిక పాఠకుల అభిమానులతో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠకులు మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో సుదీర్ఘ దీర్ఘకాలం నుండి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వార్త కథనాల విషయంలో చాలా వేగంగా ప్రజలకు వార్తలు అందిస్తున్న మీడియా రంగంలో సూర్య దినపత్రికకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక విలేఖరి యాకుబ్, వై శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, వడ్ల సురేంద్రచారి, శంకరయ్య, ఏషముని రాజు, హనుమంతు, వాకిటి రమేష్, పాల బుడ్డి, ఉషన్న, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు శ్రీరాముని అక్షింతలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలాల్లోని పుట్టపల్లి గ్రామంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు గ్రామ పూర వీధులలో ఊరేగింపుగా తీసుకెల్లి, మొదట అక్షింతలకు స్థానిక శివాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి ,భజన మరియు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. శ్రీరాముని అక్షింతలను ప్రతి గడప గడపకు పంచుతూ ఈనెల 22వ తేదీన ప్రతి ఒక్కరు పండగ వాతావరణం లో ఉండాలి అని పుట్టపల్లి భజన మండలి సభ్యులు మరియు యువకులు గ్రామ ప్రజలు తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం సురేష్ స్వామి మరియు పుట్టపల్లి గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఆదివారం వాసవి క్లబ్ 2024 క్యాలెండర్ ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలురి రమేష్ బాబు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలిమిచేర్ల రమేష్, శివ జగదీశ్వర్, గంప శ్రీనివాసులు, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, కలిమిచర్ల గోపాల్, రీజినల్ చైర్మన్ జూలూరు సత్యనారాయణ ,వాసవి క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి కల్వలక్ష్మి, భీమ్శెట్టి ప్రసన్న, వీరబొమ్ము విజయభాస్కర్, పాపిశెట్టి సతీష్ గుప్తా, యాద శోభన్ బాబు, బిళ్ళకంటి వెంకటేశ్వర్లు, ఉప్పు ఆంజనేయులు, గుండ్ల శ్రీనివాసులు, పి ఎస్ ఎన్ గుప్తా, గుబ్బ కిషన్, సామల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రామ పూజిత అక్షింతలను అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

## - బిజెపి జిల్లా యువ నాయకుడు సత్య యాదవ్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** 500 ఏళ్లనాటి హైందవుల కల నిజం కాబోతున్న వేళా ఆ శ్రీరామచంద్రుని పాదాల చెంత పుజించబడ్డ అక్షింతలను నేడు అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర బాధ్యులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పెద్దలు, పార్టీ నాయకుల చేతులమీదుగా స్వామివారి అక్షింతలు మరియు చిత్ర పటాన్ని మా నివాసంలో కుటుంబ సమేతంగా అందుకోవడం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని నారాయణ పెట్ జిల్ల బిజెపి యువానాయకుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు కార్యక్రమంలో పెద్దలు రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ అన్న, రతంగ పాండు రెడ్డి, సంఘ్ పెద్దలు కుంటి ఎల్లప్ప, మ్యాడం ప్రభాకర్ , సీతారాములు, కిసాన్ సంఘ్ వెంకోబా పార్టీ నాయకులు మిర్చి వెంకటయ్య , బిల్డర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు

# గడపగడపకు శ్రీరాముని అక్షింతలు





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సీ గ్రామంలో అయోధ్య శ్రీ రాముని అక్షింతలు ఆదివారం గడపగడపకు పంపిణీ చేశారు. ఆనంతరం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గ్రామ పెద్దలు, భక్తులు , భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ శ్రీరాముని అక్షింతలను ఊరేగింపుగా శ్రీ రామ జయ రామ జయ జయ రామ అంటు శ్రీరామ నామస్మరణ, నినాదాలతో ప్రతి ఇంటింటి కి వెళ్లి శ్రీరాముని అక్షింతలు ,కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట పండుగను అంబరాన్నంటేలా ప్రతి ఒక్కరు జరుపుకోని ఈ అక్షింతలతో పూజలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

## - టీజేఎస్ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ టీజేఎస్ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సు గోడపత్రికను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు, కేంద్ర ప్రభుత్వ వివక్షత పైరాష్ట్ర సదస్సులు సుదీర్ఘంగా చర్చ ఉంటుందన్నారు. కృష్ణా జిల్లాలో న్యాయమైన వాటా, ఉద్యోగ విభజనలో తెలంగాణ వారిని సొంత రాష్ట్రానికి తెప్పించుట, పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థల ఆస్తులు తెలంగాణకి విభజించి ఇచ్చుట, రాష్ట్రంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలని, తెలంగాణలో పెండింగ్ ఉన్న సమస్యల పైరాష్ట్రస్థాయి సదస్సును జనవరి 21న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్ హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సార్ అధ్యక్షతన ప్రారంభమవుతున్నట్లు ఆయన తెలిపారు నియంతను గద్దె దించిన తెలంగాణ ప్రజలకు జెజెలు తెలుపుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సు కు జోగులాంబ గద్వాల జిల్లాలోని తెలంగాణ జన సమితి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ జేఏసీ నాయకులు ఆర్ రామ్మోహన్, కో కన్వీనర్ వీరభద్రప్ప, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, నాయకులు మధు, రాజు, ఇస్మాయిల్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్టు అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను పురవీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి పంపిణీ చేశారు. హనుమాన్ దేవాలయంలో పుర ప్రముఖులు భక్తులు పూజలు నిర్వహించి పురవీధుల గుండా భజనలు చేస్తూ అక్షింతలు పంపిణీ చేస్తుండగా మహిళలు భక్తులు అయోధ్య నుండి అక్షింతలు తెచ్చిన రథానికి మంగళారతులు పలుకుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి సుజీవన్ రావు వెంకట్ రెడ్డి హుస్సేన్ యాదవ్ జైపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ ఆకట్టుకున్న ముగ్గులు





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ ప్రతి ఇంటికి వాకిళ్ళలో  రంగురంగుల రంగవల్లికలు కనిపిస్తాయి. గోమయంతో వాకిళ్లను అలికి వాకిల్లో శ్రద్ధగా రకరకాల ముగ్గులు వేసి వాటిని పసుపు అలంకరించి చక్కగా వాటి మధ్య గొబ్బెల్లు పేర్చి వాటిని పూలతో అభిషేకించి ఓ అద్భుతమైన వాతావరణాన్ని సృష్టిస్తారు. కౌకుంట్ల మండల కేంద్రంలో పోలీస్ అధికారి సాయినాథ్ కూతురు మరియు నీలి శ్రీనివాసులు కూతురు తమ స్వగృహంలో సంక్రాంతి ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి.

## శ్రీరాముని అక్షింతలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని గోపన్  పల్లి గ్రామంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు గ్రామ పూర వీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లి, మొదట అక్షింతలకు స్థానిక శివాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి ,భజన మరియు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. శ్రీరాముని అక్షింతలను ప్రతి గడప గడపకు పంచుతూ ఈనెల 22వ తేదీన ప్రతి ఒక్కరు పండగ వాతావరణం లో ఉండాలి అని గోపన్ పల్లి భజన మండలి సభ్యులు మరియు యువకులు గ్రామ ప్రజలు తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం సురేష్ స్వామి మరియు గోపన్ పల్లి గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మాదాసి మదారి కురువ ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కత్తె విజయకుమార్, వడెన్న, దన్నాడ రాములు, కె.వేణుగోపాల్, జి.వేంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,టి.రాజేంధర్ రెడ్డి మారెపల్లి సురేందర్ రెడ్డి, పాల్గొన్నారు

# ఆటలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి..

- మాజీ సర్పంచ్ రాములు నాయక్
- క్రికెట్ టోర్నమెంట్లతో గ్రామాలలో సంక్రాంతి వాతావరణం నెలకొంది
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రవి నాయక్
- మొదటి బహుమతి గెలుచుకున్న పలుగుల గడ్డ తండా టీం





**బాలానగర్ మేజర్‌న్యూస్:** ఆటలుమనం ఆనందంగా ఉండటానికి ఆడుకుంటామనీ శారీరకంగా మానసికంగా ధృడంగా ఉండటానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయని క్రీడల ద్వారానే మంచి పద్ధతులు అలవాటు అవుతాయని నేరళ్లపల్లి మాజీ సర్పంచ్ రాములు నాయక్  అన్నారు. క్రికెట్ టోర్నమెంట్లతో గ్రామాలలో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రవీనాయక్ తెలిపారు బాలానగర్ మండల పరిధిలోని జాలుగడ్డ గ్రామపంచాయతీలో నిర్వహించిన క్రికెట్  టోర్నమెంట్ ఆటలకు రాములు నాయక్ మరియు రవి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను మొదట పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి గెలుపొందిన పలుగుల గడ్డ తండా టీంకు బహుమతి అందజేశారు  ద్వితీయ బహుమతి సీతమ్మ గడ్డ తండా టీంకు అందజేశారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాజీ సర్పంచ్ రాములు నాయక్,  కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవినాయక్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచిన వారిని చూసి ఓడిపోయిన వారు మెలకువలు నేర్చుకొని ఆ తర్వాత మళ్లీ గెలుపొందే ప్రయత్నం చేయాలని సూచించారు. ఆటలతో దేహదారుఢ్యంతో పాటు మంచి పద్ధతులు అలవాటు పడతాయని అన్నారు. క్రీడల వల్ల ఎంతో రాణించవచ్చని జీవితంలో క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు కూడా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ తండాలకు చెందిన క్రీడాకారులు యువకులు గ్రామ పెద్దలు  తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం మన్సూర్ పల్లి గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సీతారాముల వారి కళ్యాణోత్సవం కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. గ్రామస్తులు గ్రామం అభివృద్ధికి,గుడి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. సీతా రాముల వారి విగ్రహ దాతలు మల్కాజి గిరి వాస్తవ్యులు బండి కృష్ణ జ్యోతి శ్రీధర్,నిత్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. సీతారాముల స్వామివారి కళ్యాణం సందర్భంగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముసలి గారి సుభద్రమ్మ,సుధాకర్ రెడ్డి  దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండీడ్,మహమ్మదాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కె.ఎం నారాయణ,కొమిరే లక్ష్మయ్య,పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,సర్పంచులు పుల్లారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, నాయకులు అనంత లక్ష్మారెడ్డి, ఆశిరెడ్డి, రవీందర్ రెడ్డి,శంకరయ్య,దోమ వెంకటేష్, వెంకట్ యాదవ్, కొమిరె తిరుపతయ్య, శ్రీనివాస్, బుగ్గయ్య, గ్రామ పెద్దలు,యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య జేఏసి చైర్మన్‌ను కలిసిన అతిథి అధ్యాపకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నాంపల్లిలోని గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ భవన్‌లో ఇంటర్ విద్య జేఏసి చైర్మన్, పాలమూరు జిల్లా ఉద్యమనేత డాక్టర్ మధుసూదన్ రెడ్డిని ఆదివారం అతిథి ఆధ్యాపక సంఘం, గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేతలు భగవంతాచారి, నర్సింహారెడ్డి, సదానందం గౌడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతిథి ఆధ్యాపకుల్ని కంటిన్యూయోషన్ చేపించి, 12 నెలల కన్సాలిడేట్ జీతం ఇవ్వాలని వివరించారు. మధుసూదన్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత 10 ఏండ్లుగా ఇంటర్ విద్యా వ్యవస్థ బలోపేతానికి అహోర్నిషలు కృషి చేస్తున్న అతిథి అధ్యాపకుల్ని గత ప్రభుత్వం వివక్షకు గురిచేసిందన్నారు. అతిథి అధ్యాపకుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి  దావోస్ పర్యాటన ముగిసిన తర్వాత తానే స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు వేణు, మైపాల్ నాయక్ ,కావలి కృష్ణ, బాలకృష్ణ గౌడు, భీమేష్, బొడిగే నాగేశ్వర్, గిరిబాబు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న108 సిబ్బంది





**తెలకపల్లి మేజర్‌న్యూస:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది 108 అత్యవసర సేవల సిబ్బంది అందించిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామానికి చెందిన వేపూరి ధర్మయ్య ఆదివారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుండి నాగర్ కర్నూల్ వెళ్తుండగా తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుమీద పడి అతడు తీవ్రంగా గాయపడగా సమాచారం అందుకున్న 108 అత్యవసర సేవల సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్, పైలట్ రాముడు లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన వేపూరి ధర్మయ్యకు ప్రథమ చికిత్స చేసి నాగర్ కర్నూల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ధర్మయ్య దగ్గర ఉన్న ఒక మొబైల్ ఫోను ,బైకు తాళం, నగదు 76, 500 రూపాయల నగదును అతని భార్యకు జిల్లా వైద్య డ్యూటీ డాక్టర్లు, అధికారులు, సిబ్బంది ,పోలీసుల సమక్షంలో అప్పజెప్పి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు అత్యవసర సిబ్బంది అయినా ఈఎంటి శ్రీకాంత్ , పైలట్ రాముడు లను అభినందించారు.

## ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేసిన వైస్ చైర్మన్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అయోధ్య రాముని అక్షింతలు అల్లంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంపురం గ్రామంలో అల్లంపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి ఇంటింటికి పంపిణీ చేశారు. హిమాపురం గ్రామంలో ప్రతి గడప గడప నుండి హిందువులకు రాముని అక్షింతలు అందజేయడం చాలా సంతోషకరమని ఇమాంపురం గ్రామానికి చెందిన ప్రజలు వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డిని అభినందించారు. ఈనెల 22వ తేదీన ప్రతి గడపగడప నుండి రాముని అక్షింతలతో పండుగ వాతావరణం గా చేసుకోవాలని సూచించారు. హిమాపురం గ్రామంలో భాజా భజంత్రీలతో పలు పురవీధులలో తిరుగుతూ రాముని అక్షతలు మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి అందజేసి ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** రోడ్డు యాక్సిడెంట్స్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి,యాక్సిడెంట్స్ ఎవరు కావాలని చెయ్యరు అనుకోకుండా జరిగే యాక్సిడెంట్స్ పేరుతో చట్టాన్ని తెచ్చి బడుగు బహీన వర్గాల పై చట్టాన్ని ప్రయోగించటం న్యాయమా? సైంటిస్ట్ లు ప్రయోగం ద్వారా కొత్త మెడిసిన్ కనుగొన్న తర్వాత వివిధ రకాల జంతువుల పై ప్రయోగించి నట్టు ఏ చట్టం తెచ్చిన ఫస్ట్ బలహీన వర్గాల పై చట్టాన్ని అమలు చేయాలని చూడటం సిగ్గు చేటు లాయర్, ఇంజనీర్ , డాక్టర్స్ , కీ హోదా ఉన్నప్పుడు డ్రైవర్స్ కి హోదా లేదు ఎందుకంటే అతను బలహీన వర్గాల కుటుంబం నుండి వచ్చాడు అతనికి బ్యాంక్ లోన్స్ ఇవ్వరు అంబానీ సోదరులకు, కింగ్ ఫిషర్ విజయ్ మాల్యా కు, నిరావ్ మోడీ లాంటి వాళ్లకు ఇచ్చి దేశం దాటి వేసే వాళ్లకు ఇస్తారు వాళ్ళ కోసం కొత్త చట్టాన్ని ఎందుకు అమలు చెయ్యరు వాళ్ళ ఆస్తులను ఎందుకు కేంద్ర ప్రభుత్వం జప్తు చెయ్యదు? కొత్తగా పోలీస్ వాళ్ళు వచ్చిన వాళ్ళ ఆధిపత్యం ఆటో డ్రైవర్ పై రోడ్డు పై ఉన్న అరటి పండ్ల బండ్ల పై చలయిస్తరు అదే డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఎంత మంది %ఎ×్రా% బిడ్డలను జైల్ లో పెట్టారో చెప్పండి. కేంద్ర ప్రభుత్వనికి చిత్త శుద్ది ఉంటే రైతులకు నష్టపరిహారం చట్టాన్ని విద్యార్థులకు పై చదువులకు 0 ఇంట్రెస్ట్ లోన్స్ ఇవ్వండి. అంతే కానీ హిట్ అండ్ రన్ పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చి డ్రైవర్ సోదరుల హక్కులను కాల రాయకుండా ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని చిన్న చింత కుంట మండలం లాల్ కోట.గ్రామానికి చెందిన మొయిన్ కోరుతున్నారు

# వైభవంగా క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవం







**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలోని వెలసిన శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శ్రీ డాక్టర్ వృషభలింగేశ్వర శివయోగి మహస్వామి ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాలు నిర్వహించారు. సాయంత్రం 5:30గంటలకు చిత్ర దుర్గా వారి డోళ్ళు,విశేషమైన చండీమేళ వాద్య నాదముల , వేలాది భక్తుల మధ్య పచ్చని తోరణాలు పుష్పాలతో అలంకరించిన రథోత్సవాన్నికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో భక్తుల జయ్యధ్వానుల మధ్యన స్వామి వారి మహారథోత్సవాని భక్తులు లాగారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మహోత్సవాలో పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు పీఠాధిపతులకు ,నాయకులకు శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు. ఈ మహోత్సవాలకు సరిహద్దు కార్ణటక, మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కృష్ణ నదిలో స్నానం ఆచారించి స్వామికి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పంచమ సిద్ధిలింగమహస్వామి నేరడగం, గురుమూర్తి శివాచార్యమహస్వామి కడేచూరు, క్షీర లింగ మహాస్వామి చేగుంట, పలువురు పీఠాధిపతులు,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, సిద్ధార్థ్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, కొండయ్య,సోమ శేఖర్‌గౌడ్, శ్రీనివాసులు, నర్సప్ప, స్థానిక సర్పంచ్ రాధమహదేవ్, శివరాజ్ పాటిల్,వై.శివప్ప,మోనేష్,మహిపాల్ రెడ్డి, రామకృష్ణ ధని, రాకేష్, దేవేంద్రప్ప, ఆనంద్ గౌడ్, పల్లే సూరేష్,ఎంపిపి పూర్ణిమ వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ అంజమ్మ పాటిల్, సర్పంచ్‌లు, అఖిలపక్ష నాయకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన లైన్స్ క్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి ఉత్సవాలు




**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** లయన్స్ భవన్ నందు లైన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా లైన్ బి అంబదాస్ రావు అధ్యక్షతన లైన్ సత్యాంజనేయులు సెకండ్ వైస్ ప్రెసిడెంట్ సహకారంతో చిత్రపటానికి పూలమాల సమర్పించి మరియు ప్రభుత్వాసుపత్రిలో బాలింతలకు బ్రెడ్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమం ఉద్దేశించి లయన్ ఎస్ రమేష్ రావు రీజియన్ చైర్మన్ మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ ఒక వ్యాపారవేత్త ఎంత సంపాదించిన జీవితంలో సంతృప్తి అనేది ఉండదు అని భావించి తాను సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు వినియోగించాలన్న ఆలోచనతో తనలాంటి కొంతమంది వ్యాపారస్తులు కలిసి సమాజసేవ చేయడం ప్రారంభించి చివరకు 7 జూన్ 1917 వ సంవత్సరంలో లైన్స్ క్లబ్ అంతర్జాతీయ సంస్థగా ఏర్పాటు కావడం జరిగింది ప్రస్తుతము ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలలో 48 వేల క్లబ్బులతో 1.4 మిలియన్ల సభ్యులతో విస్తరించి ఉన్నది భారతదేశంలో 6,335 క్లబ్బులతో 2, 35,000 సభ్యులను కలిగి స్వచ్ఛందంగా అనేక సేవలను అందిస్తున్నది ఈ కార్యక్రమంలో డాక్టర్ శరణ్య ప్రభుత్వ వైద్యులు,కే.శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కర్ని స్వామి డిస్ట్రిక్ట్ చైర్మన్, డివి. చారి,డిస్టిక్ చైర్ పర్సన్ పృథ్వీరాజ్ జాయింట్ సెక్రెటరీ ఆడం సత్యనారాయణ కట్ట వెంకటేష్ జి శరణప్ప కే రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి : సర్పంచ్ వెంకటేశ్వర్ రావు



**వెల్దండ.** క్రీడాకారులు ఆటల పోటీలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కొట్ర గ్రామ సర్పంచ్ పోనుగోటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో షాంపూరి అంజమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలను సర్పంచ్ వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలతో ప్రధానంగా యువకుల్లో దేహ దారుణ్యం పెరుగుతుందన్నారు. క్రీడలు ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసాన్నిస్తాయన్నారు. మొదటి బహుమతి షాంపుర అంజమ్మ జ్ఞాపకార్థం రూ 5 వేలు, ద్వితీయ బహుమతి బాధపెల్లి అశోక్ గౌడ్ రూ 3 వేలు 16వ తేదీ ఫైనల్ మ్యాచ్ తర్వాత అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చందు. సత్యం. రాజు. గణేష్. గౌడ్. నాయకులు సత్యనారాయణ, దశరతం యాదవ్, సర్దార్, సైదులు, నంద, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఆటల పోటీలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ గ్రామాల్లో యువత ఆటలు పోటీలలో పాల్గొని ప్రతిభ చాటుకుంటున్నారు .కబడ్డీ , వాలీబాల్ క్రికెట్ సంబంధించిన ఆటలలో వారి ప్రతిభను సాధించి పలు పార్టీల నేతలు కార్యకర్తలు బహుమతులు ప్రదానం చేశారు. ఆటాపాటలలో ఆనందోత్సాహాలతో జరుపుకుని ఐక్యత చాటుకున్నారు. ఆటపాటలతో మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని, మంచి ఆరోగ్యం పొందవచ్చు అని అన్నారు.

# అయ్యప్ప జ్యోతి దర్శనం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మకరజ్యోతి కనిపించే ముందు శ్రీ అయ్యప్పస్వామి వారికి తిరువాభరణములు' అలంకరించటం సాంప్రదాయం. ఆనాడు పందళ మహారాజు రాజశేఖరునకు ఇచ్చిన మాట ప్రకారము నేటికీ ఈ కార్యక్రమమును ఆ రాజవంశీయుల పర్యవేక్షణలో జరుగును. పందళంలోని రాజవంశీయుల కుటుంబములో ఈ తిరువాభరణపు పెట్టెలు వుంటాయి. పందళం వెళితే మనం చూడవచ్చును. మకర సంక్రాంతికి ముందుగా దేవస్థానం అధికారులకు పందళం రాజవంశీయులు వారి ఆధీనంలోని తిరువాభరణపు పెట్టెలు స్వాధీనం చేస్తారు. తరువాత ఒక సంవత్సరకాలము పూర్తి నియమనిష్టలతో వుండే వాహకులు ఈ తిరువాభరణపు పెట్టెలు మోస్తారు. మొదట శబరిమలైకి 88 కి.మీ. దూరములో నున్న పందళంలోని "వెలయకోయికెల్ ధర్మశాస్తా" ఆలయంలో వుంచి పూజలు చేసి , జనులదర్శనానికి వుంచుతారు. జనవరి 12 మధ్యాహ్నం పోలీసు బందోబస్తుతో పూజచేసిన తర్వాత తిరువాభరణాల ఊరేగింపు ప్రారంభమౌతుంది. మొదటి రోజు రాత్రి "అయిరూరు పుదియన్ కావు" దేవాలయంలో గడపుతారు. జనవరి 13 ఉదయమే పూజ జేసి ప్రారంభమైన ఊరేగింపు మధ్యాహ్నానికి "పెరువట్టాల్" దేవస్థానంలో కాసేపు విశ్రాంతి తీసికొని , పూజ అయిన తర్వాత ముందుకు సాగుతుంది. ఆ రాత్రి 'లాహ' ఎస్టేట్ లో విశ్రాంతి తీసుకుంటారు. జనవరి 14 ఉదయం పూజచేసి , కొంత ప్రయాణం చేసిన తర్వాత "నీలక్కల్" శివమందిరంలో కొద్దిసేపు ఆగి , పూజ అయిన తర్వాత "సిరియాన వట్టమ్ (శ్రీ మణికంఠుడు బాలుడుగా దొరికిన స్థలము) లో కాసేపు విశ్రమించి సాంప్రదాయక పూజలు చేసి , అడవిదారి ద్వారా శబరి పీఠాన్ని చేరుతారు. అక్కడ దేవస్థానం అధికారులు పూజలు చేసి, తిరువాభరణం ఊరేగింపుకు స్వాగతం పలుకుతారు. ఊరేగింపు వాయిద్యగోష్టులతో , శరణుఘోషలతో వైభవంగా సాగుతుంది.

●ఈ తిరువాభరణం పెట్టెలు శబరి పీఠమునకు కొద్దిసేపటిలో వస్తాయనగా ఆకాశంలో రెండు గరుడ పక్షులు ఎగురుతూ కన్పిస్తాయి. అవి అలా గాలిలో ఎగురుకుంటూ పోయి సన్నిధానము చేరి , స్వామి వారి దేవాలయ శిఖరముపై ప్రదక్షిణ చేసి తిరిగి వెళ్ళిపోతాయి. సాక్షాత్తూ అనంత పద్మనాభస్వామి తనవాహనమైన గరుత్మంతునిపై , తన కుమారుని దర్శించుకోవటానికి వత్తురని భక్తుల విశ్వాసము.

●ముఖ్యంగా పేట తుళ్ళిలో ప్రముఖులైన అలంఘాట్ వారు ఈ గరుడపక్షులు ఆకాశములో కన్పించనిచో వాళ్ళు ఇరుముడులు స్వామి వారికి నివేదించరట. అనంత పద్మనాభ స్వామి, అంటే శ్రీ మహావిష్ణువు రాలేదు కనుక ఇరుముడిని సమర్పించటంలో విలువేముందని వాళ్ళు వెళ్ళిపోతారట. నిజంగా అనుభవములో చాలా మందిని విచారిస్తే శబరిమలలో ఇతర సమయములలో అలాటి పక్షుల జోడి కన్పించదు. మరి విచిత్రంగా , భగవల్లీలగా , నేనున్నానని ప్రత్యక్ష సాక్ష్యం భగవంతుడు ఇస్తున్నాడన్నట్లుగా ఆ గరుడపక్షులు ఆ సమయంలో రావటము శబరిగిరీశునికి ప్రత్యక్ష నిదర్శనం కాక ఇంకేముంటుంది ? ఆ పక్షులు వెళ్లిపోతుండగానే దారిలో గల భక్తులు తిరువాభరణపు పెట్టెలు వస్తున్నాయని తెలుసుకొని, శరణుఘోష దద్దరిల్లుతుండా, ఎక్కడికక్కడే స్వామివారికి హారతులివ్వాలని కర్పూర జ్యోతులు వెలిగించి శరణాలు చెబుతు దారి పొడవునా ఉత్కంఠతో నిలుచుని ఎదురు చూస్తుంటారు. ఆ పెట్టెలు రాగానే వాటిని దర్శించాలని, తాకాలని, ఒకరికొకరు పోటీపడి ముందుకు నెట్టుకుంటూ శరణఘోషలు చేస్తూ ఒళ్ళు మరిచిపోయి కేకలు వేస్తు పరుగులు తీస్తుంటారు. ఇక ఆభరణాల పెట్టెలు మోసేవారికి చూస్తుంటే మహాశ్చర్యం వేస్తుంది. అంతటి పెద్ద పెట్టెలను





అవలీలగా మోస్తూ చేతులతో పట్టుకోకుండా విన్యాసాలు చేస్తు వారు పరుగులతో వస్తుంటే, చూసేవారి శరీరము గగుర్పొడుస్తుంది.

●సన్నిధానంలో మధ్యాహ్నం 12 గంటలకే దర్శనము నిలిపివేసి, పదునెట్టాంబడి వరకు శుభ్రముచేసి ముగ్గులు పెడతారు. భక్తులు దారికిరువైపులా శరణుఘోష సల్పుతూ కర్పూర జ్యోతులు ప్రకాశింపచేస్తుండగా తిరువాభరణపు పెట్టెలు తీసుకువచ్చి పదునెట్టాంబడి నధిరోహించి , స్వామివారి దేవళములో ప్రవేశించగానే తలుపులు మూస్తారు. కొద్ది సేపు పూజ అనంతరము సరిగా 5-15 నుండి 6 గంటలు సంధ్యా సమయములో భళ్ళున గలగలమంటూ గంటలు మ్రోగుచుండగా తలుపులు తెరుచుకుంటాయి. స్వామికిక కర్పూర హారతి ఇస్తూ స్వామిని సేవిస్తుంటారు. సరిగా అదే సమయములో కాంతమలలో కొండశిఖరముపై జ్యోతి దర్శనం అవుతుంది. జ్యోతిదర్శనమునకు కొద్ది నిముషముల ముందుగా ఆకాశంలో , కాంతమల కొండ శిఖరముపై ఒక నక్షత్రము కన్పిస్తుంది. కొద్దిసేపు ఆ నక్షత్రము కన్పించి కనుమరుగవగానే జ్యోతి కనిపిస్తుంది. ఎపుడైతే నక్షత్రం కనిపిస్తుందో అది సంకేతంగా భావించి స్వాములందరూ శరణుఘోష బిగ్గరగా చెబుతూ , తమ వద్దగల కర్పూర జ్యోతులను స్వామికి అర్పించటానికి



వెలిగించి సిద్ధంగా వుంటారు. ఊపిరి బిగపట్టి , గుండెలు పగిలే ఉత్కంఠతో జ్యోతి దర్శనం కోసం ఏ మాత్రం చూపు మరల్చకుండా ఆ కాంతమల శిఖరము వైపే దృష్టి సారించి ఉంటారు. జ్యోతి కనిపిస్తుంది. ఒకటే కోలాహలం శరణుఘోష , కర్పూర జ్వాలలు , మేళాలు , తాళాలు , ఒకటేమిటి ? శరణుఘోషతో శబరిమల ప్రతి ధ్వనించిపోతుంది.

●ఓ క్షణం కనిపించిన జ్యోతి అదృశ్యమై పోతుంది కొద్ది క్షణాలలో మరలా కన్పిస్తుంది. ఇనుమడించిన భక్త్యావేశంతో స్వాములు శరణుఘోష సల్పుతూ , కర్పూర జ్యోతులు వెలిగించి తనవితీరా జ్యోతిని దర్శించుకున్న తృప్తితో యిక బయలుదేరుతారు. కొద్ది విరామం తరువాత తిరువాభరణములతో అలంకరించిన స్వామివారి దివ్యమంగళ విగ్రహాన్ని ఆఖరిసారిగా దర్శించుకొని , తిరిగి మిమ్ము దర్శించుకునే మహాభాగ్యాన్ని ప్రసాదించు స్వామి ! అంటూ ప్రార్థించి వెనుతిరుగుతారు. నిజంగా జ్యోతిదర్శనం మాటలకు అందని ఓ గొప్ప మధురానుభూతి ! ప్రతివారి హృదయములోను యాత్ర పరిపూర్ణ ఫలిత మొసంగిన తృప్తి ఏర్పడును.

●పిదప కన్నెస్వాములు వచ్చి యున్నారా యని పరిశీలించుటకు బయలుదేరు మాళికాపురం అమ్మవారి ఊరేగింపులో పాల్గొని, మకర విళక్కు అను దీపమును , అమ్మవారి పట్టపుటేనుగును దర్శించి, ఇరుముడితో స్వామివారి దర్శనమునకుపోయి, తిరువాభరణములతో స్వామివారిని దర్శించి, మెట్ల మీద తిరుగుపడి కాయ కొట్టి వెనకవైపుగా స్వామివారిని చూస్తు పయనమయ్యెదరు.. (మహిషిని సంహరించగానే, మహిషి శరీరము నుండి లీలావతి ఉద్భవించి అయ్యప్ప స్వామి వారిని, వివాహమాడ వలసినదిగా కోరినదనీ ఆయన అందుకని నిరాకరించి, తన కోవెలలో మంజమాతగా పూజలందుకోవలసినదని, ఏ సంవత్సరము తనను దర్శించుటకు కన్నెస్వాములురారో అపుడు ఆమెను వివాహం చేసుకుంటానని మాటయిచ్చాడని ఐతిహ్యం. అందుకే ఈ సాంప్రదాయాన్ని అక్కడ కొనసాగిస్తున్నారట.

## ప్రగడ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన జోలాపురం బజారి ఆదివారం మృతి చెందారు .విషయం తెలుసు కున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వారి ఇంటికి వెళ్లి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .వారి కుటుంబాని ఓదార్చి ప్రగడ సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలీసులకు సవాల్.. హడలెత్తిస్తున్న ముసుగు దొంగలు

### - మండలంలో వరుస చోరీలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు చుట్టుపక్క గ్రామాలలో ఇటీవల వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి ప్రజలు అత్యవసర పరిస్థితు ల్లో కూడా ఇంటికి తాళాలు వేసి వెళ్లాలంటే కాస్త వెనక ముందు ఆలోచన చేస్తున్నారు దొంగలు దర్జాగా వచ్చి తమ పని తాము చేసుకొని వెళ్ళిపోతున్నారు గత నెల రోజుల్లోనే మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో తాళాలు వేసిన ఇంటిని భారీ స్థాయిలో చోరీలు జరిగాయి శనివారం అర్ధరాత్రి మండల కేంద్రంలోని నరేష్ మొబైల్స్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు దాదాపుగా లక్ష రూపాయల నష్టం జరిగిందని మొబైల్ యజమాని తెలిపారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు

## ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం..

### - ప్రజల్లోనే ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్ :** ప్రజా శ్రేయస్సే నా లక్ష్యమని ప్రజల్లోనే ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో ఆదివారం సంక్రాంతి పండగ పురస్కరించుకొని నియోజవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, సుఖ సంతోషాలతో ప్రజలు సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి కావడం తెలంగాణ రాష్ట్రానికి శుభ పరిణామన్నారు, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని గుర్తు చేశారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఇన్నాళ్లకు సరైన ముఖ్యమంత్రి వచ్చారని పేదల బతుకులు మారుతాయన్నారు, ప్రభుత్వాలు ఎన్ని మారిన అభివృద్ధి చేయడంలో ఆమడ దూరంలో ఉన్నాయని, ఇన్నాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రజల ఆకాంక్ష, కల నెరవేరుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఆశాదీప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు, గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని కల్వకుర్తి ప్రాంతాన్ని అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి కి బంగారు బాటలు వెయ్యాలన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధిలో అన్ని రంగాల్లో నియోజవర్గం ముందువరుసులో ఉండేలా చూడాలని ఆశాదీప్ రెడ్డి కోరారు, తాండ్ర గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు, నియోజవర్గ ప్రజల కు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆశాదీప్ పేర్కొన్నారు, ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు.

## యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం జానంపల్లి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్, వెన్నచేడ్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు, క్రీడాకారులతో కలిసి కబడ్డీ, క్రికెట్ ఆడి క్రీడాకారులలో ఉత్తేజని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం ఆరోగ్యానికి దోహదపడుతుంది అన్నారు. క్రీడలలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, క్రీడాకారులు స్నేహ భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కేఎం నారాయణ, సర్పంచులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాయకులు అనంత లక్ష్మారెడ్డి, ఆశి రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి జ్ఞాన సంపదను అందించండి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** సమాజానికి జ్ఞాన సంపదను అందించండి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారి సభ్యులు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బ్రహ్మ కుమారీస్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ మీరు ఎంచుకున్న మార్గం సమాజానికి మేలు చేస్తుంది అని ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేని బ్రహ్మ కుమారీస్ సభ్యులు ఘనంగా సత్కరించారు. మౌంట్ అబూ నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ప్రసాదం అందించారు. కార్యక్రమంలో బ్రహ్మ కుమారి మహదేవి, అనసూయ, వీరమణి, సులోచన, ఉమమహేశ్వరి, భారతి, స్వరూప, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఆలయాలను దర్శించుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే





**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం రోజు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో సురేందర్ కుమార్ పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు .ఆలయాల విశిష్టతల గురించి ఆలయ ప్రధాన అర్చకుడు దిండిగల్ ఆనంద్ శర్మ ఎమ్మెల్యేకు వివరించారు. వీరితోపాటు ఎమ్మెల్యే స్నేహితులు తదితరులు ఉన్నారు.

**ఆలయాలను దర్శించుకున్న ఎస్బిఐ జిఎం దేబ శిష్ మిత్ర...** శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎస్బిఐ జిఎం దెబ శిశు మిత్ర డీజీఎం ప్రశాంత్ కుమార్ ఫోర్ ఇయర్ డీజీఎం వివేక్ చంద్ర జైస్వాల్ ఆర్ఎం వెంకటనారాయణ ఆదివారం రోజు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఈవో పురేందర్ కుమార్ స్వాగతం పలికారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. అనంతరం అలంపూర్ ఎస్బిఐ బ్రాంచ్ తరపున సుమారు ఒక లక్ష రూపాయల విలువగల వాటర్ కూలర్ రెండు వీల్ చైర్లు ఆలయాలకు విరాళంగా అందించారు. మీరు వెంట ఆలయ కమిటీ మెంబర్ వెంకటనారాయణ రెడ్డి ఉన్నారు.

## కనుల పండుగగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

### - కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి దంపతులు





**బిజినపల్లి మేజర్ న్యూస్:** వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం నాడు శ్రీ గోదా కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీకారం పూడి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అర్చక బృందం గోదాదేవి కల్యాణోత్సవాన్ని అత్యంత రమనీయంగా, కమనీయంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి వందలాది మంది దంపతులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా హాజరై కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్ రెడ్డి దంపతులు, సందడి నరేందర్ రెడ్డి దంపతులు, సందడి దేవేందర్ రెడ్డి దంపతులు, సందడి సురేందర్ రెడ్డి దంపతులు, అనంత నరసింహారెడ్డి, వాసా ఈశ్వరయ్య,చంద్రా రెడ్డి, గుబ్బ సత్యం, రాజశేఖర్, జక్ పాల్ రెడ్డి, చెన్న కృష్ణా రెడ్డి, శ్రీనివాసులు,వెంకట నారాయణ,రామకృష్ణ, అనురాధ ,రామ తేజ, తదితరులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .కళ్యాణ ఘట్టాన్ని ప్రధాన అర్చకులు ప్రత్యేక వ్యాఖ్యానంతో వివరించారు. వట్టెం బాలికల, మహిళల బృందం కోలాట నృత్య ప్రదర్శన, భజనలు, ఆహుతులను ఆకర్షించాయి. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది .కల్యాణోత్సవం అనంతరం అందరికి అన్న ప్రసాద వితరణ జరిగింది.




## మోటారు బైక్ పై మక్తల్ నుండి అయోధ్యకు బయలుదేరిన భక్తులు



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని సత్యవార్ గ్రామానికి చెందిన గుండ్లకుంట నారాయణ, చంద్రకాంత్ ఇద్దరు భక్తులు మక్తల్ శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని పునః ప్రతిష్టాపన జరుగుతున్న మందిర నిర్మాణం కార్యక్రమంలో పాల్గొనడానికి మోటార్ బైక్ యాత్ర ద్వారా మక్తల్ నుండి అయోధ్యకు బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారిని విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అయోధ్యకు పంపడం జరిగింది. సంఘ పరివార సంస్థల సభ్యులు కర్ని స్వామి, కావలి వెంకటేష్, వి.భీమ్ రెడ్డి, వాకిటి శేషగిరి,ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు తులసప్ప, వాకిటి రమేష్, పసుపుల భీమేష్,భాస్కర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి,శ్రీనివాసులు, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

